# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 90 | పేజీలు: 4 | వెల: 4/- | బుధవారం ● 22, అక్టోబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ప్రజావాణికి మొత్తం 518 దరఖాస్తులు

**హైదరాబాద్,అక్టోబర్22(నమస్తే ఉదయం):** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 518 దరఖాస్తులు అందాయి.



మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 130, విద్యుత్ శాఖ కు సంబంధించి 82, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 72, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ సంబంధించి 55, సాంఘిక సంక్షేమం శాఖకు సంబంధించి 29, ప్రవాసీ ప్రజావాణి ద్వారా 1, ఇతర శాఖలకు సంబంధించి 150 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

### రైళ్ళలో దుప్పట్లు ఎన్నాళ్ళకోసారి

# ఉతుకుతారో తెలిస్తే షాక్!

**హైదరాబాద్, అక్టోబర్ 22(నమస్తే ఉదయం):** భారతీయ రైల్వేలు ప్రయాణికుల భద్రతకు రైళ్లలో పరిశుభ్రతకు పెద్దపీట వేస్తాయని అనేక సందర్భాలలో చెప్పుకున్నాం అయితే ఇటీవల ఓ మీడియా సంస్థ ఆర్టిఐ ద్వారా సేకరించిన ఒక సమాచారం రైల్వే ప్రయాణికులను షాక్ కు గురిచేస్తుంది. రైళ్లలో స్లీపర్ కోచ్, ఏసీ కోచ్ లలో ప్రయాణికులకు ఇచ్చే బెడ్ షీట్లను ఒకసారి వినియోగం తర్వాత తిరిగి ఉతకడానికి పంపిస్తుంది రైల్వే.

అదే రైళ్లలో ఇచ్చే ఉన్ని దుప్పట్లను నెలకు ఒకసారి గరిష్టంగా నెలకు రెండు సార్లు మాత్రమే వాష్ చేస్తుందన్న సమాచారం అందర్నీ ఒకసారిగా షాక్ గురిచేస్తుంది. వివిధ సుదూర రైళ్లలో ప్రయాణం చేసే ప్రయాణికులు రైళ్లలో ఇచ్చే దుప్పట్లు ఎప్పటికప్పుడు ఉతికినవని భావిస్తారు అయితే దుప్పట్ల విషయంలో ప్రయాణికులు కంప్లైంట్ చేస్తే, ఏదైనా దుర్వాసన వస్తున్నట్టు గుర్తిస్తే మాత్రమే వాటిని ఉతుకుతున్నట్లుగా సమాచారం.





#### రైలు చార్జీలతో పాటు బెడ్ షీట్, దుప్పట్ల సేవలకు చార్జీ

సుదూర రైళ్లలో ఉండే 20 హౌస్ కీపింగ్ సిబ్బంది ఈ విషయాన్ని తెలిపినట్టు సదరు మీడియా సంస్థ వెల్లడించింది. ఏసీ కోచ్‌లలో అందించే దుప్పట్లు, బెడ్ షీట్లు, పిల్లోల సేవల కోసం ప్రయాణికుల నుండి చార్జి వసూలు చేస్తారా అని ఆర్.టి.ఐ ప్రశ్నకు భారతీయ రైల్వే స్పందిస్తూ రైలు చార్జీలలో ఈ సేవల చార్జీలు చేర్చబడతాయని పేర్కొంది.

#### బెడ్ షీట్‌లు, దిండు కవర్లు ఎప్పటివప్పుడే వాష్

గరీబ్ రథ్, దురంతో వంటి కొన్ని రైళ్లలో ప్రయాణికులు అదనపు రుసుముతో బెడ్ రోల్ కిట్ ను కొనుగోలు చేయవచ్చునని రైల్వే మంత్రిత్వ శాఖలోని ఎన్విరాన్మెంట్ అండ్ హౌస్ కీపింగ్ మేనేజ్మెంట్ సెక్షన్ ఆఫీసర్ రిషు గుప్తా తెలిపారు.

దురంతో వంటి రైళ్ల నుండి హౌస్ కీపింగ్ సిబ్బంది ప్రామాణిక శుభ్రపరిచే పద్ధతులను కూడా వెల్లడించారు. ప్రతి ట్రిప్పు తర్వాత బెడ్ షీట్లు, దిండు కవర్లు లాండ్రీకి పంపబడతాయని తెలిపారు.

#### దుప్పట్ల విషయంలో ఏం చేస్తారంటే

దుప్పట్లు మాత్రం మడతపెట్టి కోచ్‌లోనే నిల్వ చేయబడతాయని తెలిపారు.ఇక దుప్పట్ల విషయంలో దుర్వాసన వస్తే, మురికిగా ఉంటే మాత్రమే ఉతకడం జరుగుతుందని తెలిపారు. లేదా ప్రయాణికులు ఫిర్యాదు చేస్తే వాటిని ఉతికేందుకు పంపుతారని పేర్కొన్నారు. భారతీయ రైల్వేలు దేశవ్యాప్తంగా 46 డిపార్ట్మెంటల్ లాండ్రీలు మరియు 25బూట్ లాండ్రీలను నిర్వహిస్తున్నాయని ఆర్టిఐ ద్వారా పేర్కొన్నారు.

#### గతంలో కాగ్ అక్షింతలు... అయినా మారని తీరు

ఇదిలా ఉంటే 2017లో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ కాగ్ నివేదికలో కూడా భారతీయ రైల్వేలో దుప్పట్ల శుభ్రత నిర్వహణకు సంబంధించి విమర్శించడం చోటుచేసుకుంది. రైల్వేలో దుప్పట్లను ఉతకడం, పారిశుధ్యాన్ని నిర్వహించడం రైల్వే ప్రమాణాల ప్రకారం జరగడం లేదని పేర్కొంది. ఇక తాజాగా మరో మరు ఆర్టిఐ ద్వారా వెలుగులోకి వచ్చిన ఈ వ్యవహారం రైల్వే ప్రయాణికులను షాక్‌కు గురి చేసింది.

### మూసీకి సియోల్ హాన్

# నదికి దగ్గర పోలికలు

### ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్టోబర్ 22(నమస్తే ఉదయం):** క్షిణ కొరియా సియోల్ నగరంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి పర్యటిస్తున్న విషయం తెలిసిందే. పర్యాటనలో భాగంగా ఆయన మంగళవారం ఆసక్తికర విషయాలు మీడియాకు తెలిపారు. సౌత్ కొరియా సియోల్ నగరంలోని హన్ రివర్, పరిసర ప్రాంతాలను పరిశీలించి, అక్కడ అవలంభించిన పద్ధతులను మూసీ ప్రక్షాళన ప్రక్రియలో ఉపయోగించడం జరుగుతుందని నరేందర్ రెడ్డి తెలిపారు. హాన్ రివర్‌ను బేస్ చేసుకోని సియోల్‌లో అభివృద్ధి జరిగిందన్నారు. సియోల్ నగరం, రాష్ట్రం హాన్ రివర్ వల్ల ఆర్థికంగా డెవలప్ అయిందన్నారు. హైదరాబాద్ పట్టణానికి రకరకాల ఇబ్బందులు వచ్చాయని, గత ప్రభుత్వం చేయని పని, ప్రజా ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. మూసీ నది పునరుజ్జీవనంతో పాటు పర్యాటక రంగాన్ని కూడా అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణలో హైదరాబాద్ ముఖ్యమైన పట్టణం కాబట్టి దాన్ని టూరిజం రంగంలో అభివృద్ధి చేసేది ఉందన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా హైదరాబాద్ సిటీని తీర్చిదిద్దాలని ప్రభుత్వం ఆలోచన అని చెప్పారు. సియోల్‌లో ప్రవహించే హాన్ నది.. మూసీ నదికి దగ్గర పోలికలు ఉన్నాయని, హాన్ నది పట్టణ ప్రాంతంలో 75 కిలోమీటర్లు ప్రవహిస్తోందని చెప్పారు. మన దగ్గర మూసీ నది 55 కిలోమీటర్లు



ప్రవహిస్తోందని తెలిపారు. మూసీ రివర్ బెడ్ ప్రాంతంలో ఉన్న పేదలకు న్యాయం చేయాలనే చూస్తున్నామని అన్నారు. అందుకు రూ.30 లక్షలు విలువ చేసే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఆర్థిక సహాయం, మౌలిక సదుపాయాలు ఇస్తున్నామని, వారిని ఒప్పించి, మెప్పించి కాళీ చేయిస్తున్నామని, కానీ ఉక్కుపాదం మోపడం లేదన్నారు. అందరినీ ఒప్పించి మెప్పించి మూసీ పునరుజ్జీవం చేపడతామని చెప్పుకొచ్చారు.

### ఉక్రెయిన్ సమస్యకు

# త్వరగా పరిష్కారం

- పుతిన్‌తో భేటీలో మోడీ అభిప్రాయం



**న్యూఢిల్లీ,అక్టోబర్22(నమస్తే ఉదయం):** బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సమావేశం కోసం రష్యాలోని కజాన్ నగరం వెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వీరిద్దరి మధ్య జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ వివాదానికి వీలైనంత త్వరగా, శాంతియుత పరిష్కారానికి మద్దతు ఇస్తానని మోదీ పునరుద్ఘాటించారు. శాంతి పునరుద్ధరణకు సహకారం అందించేందుకు భారత్ సదా సంసిద్ధంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. రష్యా - ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న ఘర్షణ అంశంపై నేను నిరంతరం మీతో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాను. నేను గతంలో చెప్పినట్టుగా సమస్యలను శాంతియుత విధానంలో పరిష్కరించుకోవాలని మేము భావిస్తున్నాం. శాంతి, స్థిరత్వం స్థాపనకు మేము సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం. మా ప్రయత్నాలన్నీ మానవీయతకే ప్రాధాన్యత ఇస్తాయి. రాబోయే కాలంలో కూడా సాధ్యమైన అన్ని సహకారాలు అందించడానికి భారత్ సిద్ధంగా ఉంది' అని అధ్యక్షుడు పుతిన్‌కు ప్రధాని మోదీ చెప్పారు. కాగా బ్రిక్స్ సదస్సుల్లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ ప్రస్తుతం కజాన్ సిటీలో ఉన్నారు. గత మూడు నెలల వ్యవధిలో తాను రెండవసారి రష్యాలో పర్యటించడంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత మెరుగుపడతాయని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. 'మీ స్నేహానికి, సాదర స్వాగతానికి, ఆతిథ్యానికి మిగతా.. 2లో



## నేడు వయనాడ్‌లో ప్రియాంక నామినేషన్

- హాజరవుతున్న సోనియా, రాహుల్, ఖర్గే
- నామినేషన్ కార్యక్రమానికి రేవంత్ రాక

**తిరువనంతపురం,అక్టోబర్22(నమస్తే ఉదయం):** కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తొలిసారి ఎన్నికల బరిలోకి దిగుతున్న ప్రియాంక గాంధీ బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. 23వ తేదీ బుధవారంనాడు ఆమె నామినేషన్ వేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం ఇచ్చాయి. ప్రియాంక నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ మాజీ అధ్యక్షులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ హాజరవుతున్నారు. మధ్యాహ్నం 11 గంటలకు కల్పెట్ట న్యూ బస్టాండ్ నుంచి రాహుల్, ప్రియాంక కలిసి రోడ్‌షోలో పాల్గొంటారు. అక్కడి నుంచి నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం12 గంటలకు ప్రియాంక నామినేషన్ వేస్తారు. ఐదేళ్లుగా పార్టీ క్రియాశీలక రాజకీయాల్లో ఉంటున్న ప్రియాంకగాంధీ తొలిసారి ఎన్నికల పోటీలోకి దిగుతున్నారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో రెండు చోట్ల గెలిచిన రాహుల్ గాంధీ వయనాడ్ నియోజకవర్గాన్ని మిగతా.. 2లో

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

# అనుచరుడి దారుణ హత్య

### హత్యకు నిరసనగా అనుచరులతో కలిసి జీవన్‌రెడ్డి ధర్నా

### హత్యను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

**జగిత్యాల,అక్టోబర్22(నమస్తే ఉదయం):** కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ముఖ్య అనుచరుడు, మాజీ ఎంపీటీసీ మారు గంగారెడ్డి (58) దారుణహత్యకు గురయ్యారు. జగిత్యాల జిల్లా జాబితాపూర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆదివారం ఉదయం సంతోష్ అనే వ్యక్తి గంగారెడ్డిని కారుతో ఢీకొట్టాడు. ఆ తర్వాత కత్తితో పొడిచాడు. తీవ్రగాయాలపాలైన గంగారెడ్డిని స్థానికులు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. ఈ హత్యకు నిరసనగా జగిత్యాల పాతబస్టాండ్ వద్ద తన అనుచరులతో కలిసి జీవన్‌రెడ్డి ధర్నాకు దిగారు. కాంగ్రెస్ నాయకులకు రక్షణ లేనప్పుడు తామెందుకని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా.. 2లో






## బుల్‌డోజర్లుకు అడ్డంగా నిలబడతా...

- బిఆర్‌ఎస్ నేతలవి తప్పుడు ఆరోపణలు
- అంబర్‌పేటలో పర్యటించిన ఎంపి రఘునందన్

**హైదరాబాద్,అక్టోబర్22(నమస్తే ఉదయం):** ప్రజలను తప్పుదోవ పట్టించి ఇబ్బందులకు గురి చేయడమే బీఆర్‌ఎస్ పార్టీ నాయకుల పని అని బిజెపి నేత, మెదక్ ఎంపి రఘునందన్ రావు ఆరోపించారు. అంబర్‌పేట మూసీ పరివాహక ప్రాంతంలో బీజేపీ నేతలతో కలిసి ఎంపీ మిగతా.. 2లో

# ఎన్ఐసికి ధరణి పోర్టల్ అప్పగింత

- మూడేండ్ల పాటు నిర్వహణ బాధ్యత
- పనితీరు బాగుంటే మరో రెండేళ్ల పెంపు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కారు
- ఈ నెల 29తో ముగియనున్న ప్రస్తుత సంస్థ గడువు
- ఈ నెల 25న సెక్రటేరియట్‌లో జాయింట్ మీటింగ్




**హైదరాబాద్,అక్టోబర్22(నమస్తే ఉదయం):** ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ ఎన్ఐసీకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని వ్యవసాయ భూముల లావాదేవీల అంశాన్ని మూడేండ్ల పాటు నిర్వహించాలని సూచించింది. పనితీరు బాగుంటే మరో రెండేండ్లు పెంచుతామని ఉత్తర్వుల్లో వివరించింది. బీఆర్‌ఎస్ ప్రభుత్వం 2020 అక్టోబర్ 29న ధరణి పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. నిర్వహణ బాధ్యతను టెర్రా సీఐఎస్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీకి అప్పగించింది. వ్యవసాయ భూముల అమ్మకం, కొనుగోళ్లు అన్నీ ధరని పోర్టల్ ద్వారానే కొనసాగుతున్నాయి. ఈ పోర్టల్ లో ప్రస్తుతం 35 రకాల మాడ్యుల్స్ అందుబాటులో ఉన్నాయి. ప్రతి సమస్యకు ఇందుకు సంబంధించి రిజిస్ట్రేషన్ ఫీజులను ధరణి పోర్టల్ ఆన్‌లైన్‌లోనే వసూలవుతున్నాయి. భూ సమస్యల పరిష్కారానికి ఒక్కో అప్లికేషన్‌కు వెయ్యి రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. ఇప్పటి దాకా మొత్తం సుమారు 40 లక్షల లావాదేవీలు అయినట్లు సమాచారం. ప్రాథమిక సమాచారం నమోదులో జరిగిన అలసత్వం కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఎప్పుడో కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న భూములకు, గతంలో అమ్మినవాళ్ల పేర్లు రావడం, కొన్నిచోట్ల పట్టా భూములు ప్రభుత్వ, అసైన్డ్? భూములుగా నమోదవడం గమనార్హం. విస్తీర్ణంలో హెచ్చు, తగ్గులు.. పట్టాభూమి అయినప్పటికీ నిషేధిత జాబితాలో ఉండటం కూడా సమస్యాత్మకంగా మారింది. పేర్లు తప్పుగా నమోదు కావడం, కొందరు భూము లు అసలు ధరణిలోనే నమోదు గాకపోవడం గమనార్హం.

ఈ నేపథ్యంలో గ్రామాల్లో భూ వివాదాలు పెరిగిపోయాయి. వాటిని పరిష్కరించేందుకు ధరణి పోర్టల్ ను సమూలంగా ప్రక్షాళన చేస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అధికారంలోకి రాగానే ధరణి ప్రక్షాళన కోసం సబ్ కమిటీ వేసి విచారణ చేపట్టింది. కాంగ్రెస్ సీనియర్ నేత ఎం.కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ పీటర్ అడ్వొకేట్ సునీల్, మాజీడిప్యూటీ కలెక్టర్ మధుసూదన్ సహా సీసీఎల్ఏ మెంబర్ కన్వీనర్ ధరణీ కమిటీలో సభ్యులు. ధరణీ సమస్యలు, పరిష్కారాలపై ఈ కమిటీ అధ్యయనం చేసింది.

ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతను ఎన్ఐసీకి అప్పగిస్తున్న నేపథ్యంలో ఈ నెల 25న సెక్రటేరియట్‌లో జాయింట్ మిటింగ్ నిర్వహించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఈ సమావేశానికి ప్రస్తుతం పోర్టల్ నిర్వహిస్తున్న మిగతా.. 2లో



## విద్యుత్ ఛార్జీల పెంపును తిరస్కరించండి

- ఈఆర్‌సికి కెటిఆర్ బృందం వినతి

**హైదరాబాద్,అక్టోబర్22(నమస్తే ఉదయం):** విద్యుత్ ఛార్జీలు పెంచేందుకు అనుమతి ఇవ్వాలంటూ విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు దాఖలు చేసిన ప్రతిపాదనలను తిరస్కరించాలని భారాస డిమాండ్ చేసింది. సోమవారం రాష్ట్ర జెన్‌కో బహుళ వార్షిక టారిఫ్ ప్రతిపాదనలపై తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి(ఈఆర్‌సీ) హైదరాబాద్‌లోని కార్యాలయంలో బహిరంగ విచారణ నిర్వహించింది. దీనికి పలు వర్గాల వారు హాజరై అభ్యంతరాలు, సూచనలు ఇచ్చారు. విచారణ ముగిసిన తరవాత మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, భారాస ఎమ్మెల్యేలు, ఇతర నేతలతో కలిసి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండలి కార్యాలయానికి వచ్చి ఈఆర్‌సీ ఛైర్మన్ శ్రీరంగారావుకు వినతిపత్రం అందజేశారు. అనేక వర్గాలకు ఉచిత విద్యుత్ అందిస్తామంటూ చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలపై రూ.18,500 కోట్ల మేర వివిధ పేర్లతో ఛార్జీల భారాన్ని మోపేందుకు సిద్ధమైందని కేటీఆర్ ఆరోపించారు. ఈఆర్‌సీకి విద్యుత్ సంస్థలు సమర్పించిన 9 ప్రతిపాదనలను పక్కన పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఇళ్లకు వినియోగించే కరెంటు నెలకు 300 యూనిట్లు దాటితే కిలోవాట్‌కు స్థిరఛార్జీని రూ.10 నుంచి రూ.50కి పెంచాలని డిస్కంలు కోరాయన్నారు. మిగతా.. 2లో



## పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో
# ఏసీబీ సోదాలు
### 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు

**పెబ్బేరు, అక్టోబర్ 22(నమస్తే ఉదయం):**
వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడి చేశారు. మున్సిపాలిటీ కమిషనర్ ఆదిశేషులు 2023 సంవత్సరంలో 2, 3, 7, 10 వార్డులలో పెయింటింగ్ పనులు కాంట్రాక్టర్ చేయడంతో ఒక్కొక్క బిల్లు 83,930 రూపాయలు అలాంటి మూడు బిల్లులు ఉండడంతో కాంట్రాక్టర్లు బిల్లుల కోసం డబ్బులు డిమాండ్ చేయడంతో 25000, రూపాయలు మున్సిపల్ కమిషనర్ డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ 20 వేలకు ఒప్పుకొని 20000, రూపాయలు కమిషనర్ కు ఇస్తుండగా ఏసీబీ డిఎస్ పి బి కృష్ణ గౌడ్ వారి సిబ్బందితో పట్టుకున్నారు. మున్సిపల్ కమిషనర్ ఆదిశేషులు హైదరాబాదులో ఇంటిని కూడా సోదాలు ఏసీబీ అధికారులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .మున్సిపల్ కమిషనర్ ఆదిశేషులను నాంపల్లి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఏసీబీ డిఎస్ పి కృష్ణా గౌడ్ తెలిపారు.

## నేడు వయనాడ్‌లో ప్రియాంక నామినేషన్
**(మొదటి పేజీ తరువాయి)**
వదులుకోవడం అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. గత వారంలో రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల్లోని అసెంబ్లీ స్థానాలు, లోక్‌సభ స్థానాలకు ఉపఎన్నికలను ఈసీ ప్రకటించింది. ఆ వెంటనే వయనాడ్ నుంచి ప్రియాంకగాంధీని తమ అభ్యర్థిగా కాంగ్రెస్ ప్రకటించింది. నవంబర్ 13న వయనాడ్ లోక్‌సభకు ఎన్నిక జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు వెలువడతాయి. కాగా, వయనాడ్‌లో ప్రియాంక గాంధీకి పోటీగా నవ్య హరిదాస్‌ను బీజేపీ పోటీలోకి దింపింది. బీజేపీలో డైనమిక్ నేతగా నవ్య హరిదాస్‌కు పేరుంది. వృత్తిరీత్యా మెకానికల్ ఇంజనీర్ అయిన ఆమె 2007 బీటెక్ పూర్తి చేశారు. కోజికోడ్ కార్పొరేషన్ కౌన్సిలర్‌గా, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడా నవ్యహరిదాస్ సేవలందించారు.ఇదిలావుంటే మంగళవారం ఢిల్లీలోని తన నివాసం నుంచి రాహుల్ సోదరిత ప్రియాంకతో కలిసి వాయనాడ్ కు బయలుదేరారు. బుధవారం వాయనాడ్ లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంకాగాంధీ వాద్రా నామినేషన్ వేయనున్నారు. ఈ నేపథ్యంలో సోదరితో కలిసి రాహుల్‌గాంధీ వాయనాడ్‌కు బయలుదేరారు. రాత్రికి అక్కడే బస చేసి రేపు నామినేషన్ దాఖలు చేయనున్నారు. తాను రాజీనామా చేసినా తాను ఇక్కడి ప్రజలకు దూరం కాబోనని, ఇక్కడి నుంచి తన సోదరిని బరిలో దించుతామని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల కాంగ్రెస్ హైకమాండ్ ప్రియాంకాగాంధీని వాయనాడ్ లోక్‌సభ అభ్యర్థిగా ప్రకటించింది. ఇదిలావుంటే ప్రియాంక నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ సిఎం రేవంత రెడ్డి మంగళవారం సాయంత్రం కేరళకు బయలుదేరారు. బుధవారం నామినేషన్ కార్యక్రమంలో పాల్గొంటారు. తిరిగి ఆయన బుధవారం హైదరాబాద్ చేరుకుంటారు.

## బుల్‌డోజర్లకు అడ్డంగా నిలబడతా...
**(మొదటి పేజీ తరువాయి)**
రఘునందన్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను హైడ్రాకు మద్దతు చేశానని బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. హైడ్రా మూసీ పరివాహక ప్రాంతం ఒకటేనా అనే విషయాన్ని ముందుగా బీఆర్ఎస్ నేతలు చెప్పాలని కోరారు. మూసీ పరివాహక ప్రాంత బాధితులకు బీజేపీ అండగా ఉంటుంది.. బుల్‌డోజర్‌కు తాము అడ్డంగా నిలబడతామని అన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో మూడు గంటలు కాదు ఆరు గంటలు ఉంటామని రఘునందన్ రావు తెలిపారు. గోల్నాక డివిజన్లోని మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు విశ్వాసం కల్పిస్తున్నాం.. ఎన్ని విభాగాల అధికారులు వచ్చి మార్కులు వేసిన మీకు అండగా నిలుస్తాం.. చివరి శ్వాస వరకు బీజేపీ కార్యకర్తలు, నాయకులు పేద ప్రజలకు అండగా ఉంటారని రఘునందన్ పేర్కొన్నారు. రెండు రోజులపాటు మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను కలుస్తాం.. చివరి శ్వాస వరకు మీకు మేము అండగా ఉంటామని ఎంపీ రఘునందన్ చెప్పారు. రాజకీయాలపై మాట్లాడి బురదలు చల్లుకోవడం కాకుండా.. చాతనైతే పేద ప్రజలకు అండగా ఉందాం అని అన్నారు.

## విద్యుత్ ఛార్జీల పెంపును తిరస్కరించండి
**(మొదటి పేజీ తరువాయి)**
దీంతోపాటు పరిశ్రమల కరెంటు ఛార్జీలను ఒకే కేటగిరీ కిందకు తేవాలంటూ చేసిన ప్రతిపాదనలు ఏమాత్రం ఆమోదయోగ్యం కావని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపు రాష్ట్ర ప్రగతికి గొడ్డలి పెట్టుగా మారుతుందని, ఇప్పటికే ప్రభుత్వ అసంబద్ధ విధానాలతో పారిశ్రామిక ప్రగతి మందగించి అనేక రంగాలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయని పేర్కొన్నారు. 2022-23 సంవత్సరానికి ఖర్చులు బాగా పెరిగాయని ట్రూఅప్ పేరుతో రూ.830 కోట్ల అదనపు వసూలు కోసం జెన్‌కో ఇచ్చిన ప్రతిపాదనలను ఎలా అనుమతిస్తారని ఈఆర్‌సీని విద్యుత్ రంగ నిపుణులు వేణుగోపాలరావు, తెలంగాణ పరిశ్రమల ప్రతినిధులు ప్రశ్నించారు.

2024-29 కాలానికి జెన్‌కో ప్రతిపాదించిన 'బహుళ వార్షిక టారిఫ్' ప్రతిపాదనలు కూడా ఎక్కువగా ఉన్నాయని పలువురు తెలిపారు. డిస్కంల ప్రతిపాదనలపై ఈ నెల 23న హైదరాబాద్‌లో, 24న నిజామాబాద్‌లో ఈఆర్‌సీ విచారణ జరపనుంది.

## ఉక్రెయిన్ సమస్యకు త్వరగా పరిష్కారం
**(మొదటి పేజీ తరువాయి)**
హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. బ్రిక్స్ సదస్సు కోసం కజాన్ వంటి సుందరమైన నగరాన్ని సందర్శించే అవకాశం అవకాశం లభించడం పట్ల సంతోషంగా ఉంది.

కజాన్ నగరంలో భారత కొత్త కాన్సులేట్ ప్రారంభం కావడంతో సంబంధాలు మరింత బలపేతం అవుతాయి' అని పుతిన్‌తో మోదీ అన్నారు.




ఎమ్మెల్యే జీఎంఆర్‌ను సన్మానిస్తున్న తాండ వాసులు, రాయినిపేట తాండలో ఆంజనేయస్వామి ధ్వజస్తంభానికి మొక్కుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్

# రాయిని పేట తండాలో శ్రీ అభయాంజనేయ స్వామి
## విగ్రహ ప్రతిష్ట, బొడ్రాయి, నవగ్రహాల ప్రతిష్టాపన పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**కొత్తకోట, అక్టోబర్ 22(నమస్తే ఉదయం):**
కొత్తకోట మండలం రాయినిపేట తండాలో శ్రీ అభయాంజ నేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, బొడ్రాయి, నవగ్రహాల ప్రతి ష్టాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో జరిగింది.

మంగళవారం దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జీఎంఆర్ స్థానిక నాయకులతో కలిసి స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... ఆధ్యాత్మికతో మానవుడికి ఎంతో మనశాంతి ఇస్తుందని ఆ దిశలో సమాజంలో అనే ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. శ్రీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## పారడైస్ నుంచి కొంపల్లి- మేడ్చల్ వరకు
# మెట్రో రైల్ ఏర్పాటుకు కృషి చేస్తా
### - మంత్రి శ్రీధర్ బాబు

**మల్కాజిగిరి, అక్టోబర్ 22(నమస్తే ఉదయం):**
పారడైస్ నుంచి కొంపల్లి- మేడ్చల్ వరకు మెట్రో రైల్ ఏర్పాటుకు కృషి చేస్తానని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మంగళవారంమెట్రో రైల్ ఫేస్ -2 లో బాగంగా పారడైస్ నుంచి కొంపల్లి- మేడ్చల్ , జూబ్లీ బస్టాండ్ - అల్వాల్ మీదుగా శామీర్ పేట వైపు మెట్రో రైలు సౌకర్యాలన్ని కల్పించాలని కోరుతూ మేడ్చల్ మెట్రో సాధన సమితి ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుతో కలిసి రాష్ట్ర ఐటీ, ఇండస్ట్రీస్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

నిత్యం రద్దీగా ఉండే మేడ్చల్ జిల్లా ప్రాంత వాసులు ట్రాఫిక్ సమస్యతో సతమతమౌతున్నారనీ , జూబ్లీ బస్టాండ్ నుంచి అల్వాల్ మీదుగా శామీర్ పేట వరకు, పారడైజ్ నుంచి కొంపల్లి మీదుగా మేడ్చల్ వైపు మెట్రో రైలు సౌకర్యాన్ని కల్పించేందుకు తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

ఇప్పటికే ప్రణాళికలో ఉన్న జూబ్లీ బస్టాండ్ - షామీర్పేట్ సింగల్ డెక్ ఫ్లై ఓవర్ ని డబల్ డెక్ ఫ్లైఓవర్ గా మార్చాలని , అందులో మెట్రోని చేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే డైరీ ఫార్మ్ నుండి మేడ్చల్ వరకు మెట్రో రూట్ ని కూడా మెట్రో పేస్-2 లో చేర్చాలని డిమాండ్ చేశారు.తమకు మెట్రో రైలు సౌకర్యం కల్పించాలని పలు మార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ ఫలితం లేదన్నారు. గత తొమ్మిది నెలలుగా, బోయిన్ పల్లి, కొంపల్లి, సుచిత్ర, మేడ్చల్లో పలుమార్లు ధర్నాలు, నిరసనలు, ఆందోళనలు చేపట్టామనీ.. స్థానికులు మెట్రో సౌకర్యం లేకపోవడంపై నిరాశ వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

హైదరాబాద్ నగరం మొత్తం మెట్రో విస్తరించింది కానీ ఉత్తరాన (North hyd) ఉన్న ఏ ప్రాంతానికీ మెట్రో విస్తరణ జరగలేదు, ఇది చాలా అన్యాయమని, మాకు సమ న్యాయం జరగాలని, మిగతా ప్రాంతాలలో లాగా నార్త్ హైదరాబాదులోని ప్రజలు కూడా మౌలిక సదుపాయాల అభివృద్ధి కోరుకుంటున్నారని డిమాండ్ చేశారు. మేడ్చల్, కొంపల్లి, సుచిత్ర, అల్వాల్, శామీర్పేట్ లాంటి అధిక జనాభా ఉన్న ఉత్తర హైదరాబాద్ వాసులకు మెట్రో రైలు వసతి లేకపోవటం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు.

నార్త్ హైదరాబాదులోని ప్రాంతాల నుండి ముఖ్యంగా కారా?నా, అల్వాల్, సుచిత్ర, కొంపల్లి, కండ్లకోయ మరియు మేడ్చల్ ప్రాంతాల నుండి ప్రతిరోజు 50 వేల మంది సాఫ్ట్వేర్ ఇంజనీర్లు హైటెక్ సిటీ , గచ్చిబౌలి ప్రాంతాలకు ప్రయాణం చేస్తుంటారని , ఎంతో తీవ్రమైన కాలుష్యంతో ఆరోగ్యం పాడు చేసుకుంటున్నారని, అలాగే ప్రయాణంలో ఎంతో సమయాన్ని వృధా చేసుకుంటున్నారని వివరించారు.

ఆఫీసులకి వెళ్లడానికి ఖచ్చితమైన సమయపాలన చేయడం కూడా కష్టంగా ఉందని చెప్పారు.

నార్త్ హైదరాబాద్ మెట్రో , ఇక్కడి ప్రజలకే కాకుండా మొత్తం నార్త్ తెలంగాణ జిల్లాలైన రంగారెడ్డి,మెదక్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ ఆదిలాబాద్ ప్రాంతవాసులకి ఒక ముఖ ద్వారం లాగా ఉపయోగపడుతుందని చెప్పారు.

మేడ్చల్ మెట్రో సాధన సమితి సభ్యులుగా మేడ్చల్, శామీర్పేటలను మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టులో చేర్చాలని ఉద్యమిస్తున్నా ఈ సమస్య అపరిష్కృతంగానే ఉందన్నారు. నిత్యం పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యతో ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు నానా ఇక్కట్లు పడుతున్నామనీ వెంటనే జూబ్లీ బస్ స్టాండు నుంచి శామీర్పేట్ కు మెట్రో లైన్ వేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలన్నారు.

పారడైజ్ నుంచి కొంపల్లి, కండ్లకోయ మీదుగా మేడ్చల్ కు మెట్రో లైన్ వేసి ఇక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరారు. నిత్యం వేలాది వాహనాలతో ఇక్కడి రహదారులు గజిబిజీగా ట్రాఫిక్ వలయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మెట్రో రైలు సౌకర్యాలన్ని కల్పించాలని కోరారు. ఇక్కడి సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి , సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి రాబోయే ఫేజ్ 2 మెట్రో విస్తరణ ప్రణాళికలో తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

### సీఎం దృష్టికి తీసుకెళ్తా: మంత్రి శ్రీధర్ బాబు హామీ

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... పెరుగుతున్న జనసాంద్రతకు మెట్రో రైల్ ప్రయాణం ఒకటే సరియైన పరిష్కారం అని, తాను కూడా కరీంనగర్ వాస్తవ్యున్ని కాబట్టి ఉత్తర హైదరాబాద్‌కు మెట్రో అనుసంధానం ప్రాముఖ్యత తెలుసన్నారు. ఈ విషయాన్ని తప్పకుండా సీఎం దృష్టికి తీసుకెళ్తానని, రాష్ట్ర పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో మాట ఇచ్చారు.

అలాగే 27 అక్టోబర్ రోజున, సీఎంతో జరిగే పిఎసి సమావేశంలో ఈ విషయాన్ని ఎజెండాలో చేర్చాలని అరికెపూడి గాంధీకి సూచించారు.

మంత్రిని కలిసిన వారిలో మేడ్చల్ మెట్రో సాధన సమితి ప్రతినిధులు, వి.మహేందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, జార్జ్ , మోహన్ రెడ్డి, చిరంజీవి , రాఘవేందర్, నార్త్ అల్వాల్ అసోసియేషన్ సభ్యులు భూపాల్ రెడ్డి, నర్సింగ్ రావు, గిరిధర్ రావు, దేవేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజిరెడ్డి, కృష్ణారెడ్డి, ఫాతిమారెడ్డి తో పాటు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.



మంత్రి శ్రీధర్ బాబుకు మెట్రో రైల్ మార్గాన్ని కొంపల్లి వరకు పొడిగించాలని వినతి పత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

# ఎన్ఐసికి ధరణి పోర్టల్ అప్పగింత
**(మొదటి పేజీ తరువాయి)**
టెర్రా సీఐఎస్ టెక్నాలజీస్ కంపెనీ ప్రతినిధులతో పాటు, నూతనంగా బాధ్యతలు నిర్వర్తించనున్న ఎన్ఐసీ అధికారులు, సాంకేతిక నిపుణులు, తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ అధికారులు హాజరు కావాలని పేర్కొన్నది. ఆ రోజు ఉదయం 11 గంటలకు సచివాలయంలో గ్రౌండ్ ఫ్లోర్ లోని రూం నంబర్ 22లో ఈ జాయింట్ మీటింగ్ ఉంటుందని వివరించింది. టెరాసిస్ నుంచి ఎన్ఐసీకి అప్పగించడం ద్వారా దాదాపు కోటి రూపాయల నిర్వహణ భారం కూడా తగ్గుతుందని రెవెన్యూ అధికారులు భావిస్తున్నారు. అయితే ధరణి పోర్టల్‌కు చెందిన సాంకేతిక అంశాలను పూర్తి స్థాయిలో ఎన్ఐసీకి బదలాయించనున్నారు. నవంబరు 30వ తేదీ వరకు టెరాసిస్ సంస్థ సిబ్బంది ఎన్ఐసీకి సహకరిస్తారని రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. మరోవైపు ధరణి పోర్టల్ స్థానంలో భూ మాత పేరుతో పోర్టల్ ఏర్పాటుకు సర్కార్ కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నడుం బిగించింది. ధరణి వైఫల్యాలను అధిగమించే లక్ష్యంతో క్షేత్రస్థాయి అధ్యయానికి శ్రీకారం చుట్టింది. త్వరలో దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా నూతన ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చే పనిలో పడింది. ధరణి పోర్టల్‌ను ప్రైవేటు సంస్థ నుంచి ప్రభుత్వ ఎన్ఐసీకి బదలాయింపు ప్రక్రియను సర్కార్ ఇటీవల పూర్తిచేసింది. ఇక పేరు మార్పు మారిస్తే ప్రక్రియ పూర్తవుతుంది. ధరణి పోర్టలల్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తుల స్పెషల్ డ్రైవ్ ద్వారా దాదాపు పరిష్కరించారు. కొత్త చట్టంతో ముడిపడి ఉన్న అంశాలకు సంబంధించిన దరఖాస్తులే మిగిలి పోయినట్లు సంబంధిత వర్గాల సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ధరణి సమస్యలకు చరమగీతం పాడాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఈ క్రమంలోనే ధరణి పోర్టల్ సమస్యలపై ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ చేత క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయించారు. అందులో సేకరించిన విషయాలన్నింటినీ క్రోడీకరించి కొత్త ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. క్షేత్రస్థాయిలో భూ సమస్యల అధ్యయానికి రాష్ట్రంలో రెండు మండలాలను ఎంపిక చేసింది. అందులో ఒకటి నల్లగొండ జిల్లాలోని తిరుమలగిరి మండలం. ఇక రెండోది రంగారెడ్డి జిల్లా యాచారం మండలం. నిర్ణీత కాలంలో భూ సమస్యలను పరిష్కరించి ఇక్కడ వచ్చిన ఫలితాల ద్వారా ఇదే నమూనాను రాష్ట్రమంతటా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుచరుడి దారుణ హత్య
**(మొదటి పేజీ తరువాయి)**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం.. జగిత్యాలలో భారాస ప్రభుత్వమా అని మండిపడ్డారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడు మారు గంగారెడ్డి (55) హత్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. అనుచరుడి హత్యపై జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తన అనుచరుడిని హత్య చేయడం అంటే తనను కూడా హత్య చేసినట్లే అని ఎమ్మెల్సీ అన్నారు. హత్యకు నిరసనగా ఆస్పత్రి వద్దకు చేరుకుని నిరసనకు దిగారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని సంతోషపడాలా.. తన అనుచరులను చంపేస్తున్నారని బాధపడాలో తెలియని పరిస్థితిలో తాను ఉన్నానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. తన అనుచరుడిని చంపిన నిందితుడు ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున డబ్బులు పంచారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలకు అడ్డువస్తే భౌతికంగా దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నిందితుడు తన అనుచరుడిని చంపేస్తానని ముందే హెచ్చరించాడని అన్నారు. అంత హెచ్చరించినా పోలీసులు కనీసం ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. జరుగుతున్న పరిణామాలను తలుచుకుంటే గుండె తరుక్కుపోతుందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

ఇదిలా ఉండగా... మారు గంగారెడ్డి హత్యపై ఎమ్మెల్యే సంజయ్ ఆరా తీశారు. జగిత్యాల ఎస్పీకి ఎమ్మెల్యే ఫోన్ చేసి హత్య గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని, హత్యలో ప్రమేయం ఉన్న ఏ ఒక్కరినీ వదలొద్దని ఆదేశాలు జారీ చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గించే వారి పట్ల కఠినంగా వ్యవహరించండి అంటూ ఎస్పీకి ఎమ్మెల్యే సంజయ్ ఆదేశించారు.




టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డిని సన్మానిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ నాయకుడు మనోహర్, శ్రీకాంత్ రెడ్డిని సన్మానిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ మాచర్ల శ్రీనివాస్

# జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాము

**- టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**

**శంషాబాద్,అక్టోబర్ 22( నమస్తే ఉదయం):** జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించ డానికి ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

శంషాబాద్‌లో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) శంషాబాద్ మండల్ జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం మంగళవారం నిర్వహించారు.

జర్నలిస్టుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి ని శంషాబాద్ జర్నలిస్టులు శాలువా పూలమాలలతో సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

రంగారెడ్డి జిల్లాలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డ్స్ మంజూరు తో పాటు అక్రిడియేషన్ కార్డుల జారీ విషయంపై జర్నలిస్టుల ఆత్మీయ సమావేశంలో వివరాలు వెల్లడించారు . జర్నలిస్టులు దీర్ఘకాలికంగా ఎదురుచూస్తున్న సమస్యల పరిష్కారం కోసం సంబంధిత ప్రజాప్రతినిధులతో అధికారులతో చర్చించడం జరిగిందని వివరించారు. ఆత్మీయ సమ్మేళనంలో సీనియర్ జర్నలిస్టులు బొడ్డు మనోహర్. మంచాల శ్రీనివాస్. సంజయ్ రాజ్ .ప్రభాకర్ రెడ్డి. మైలారం వెంకటేష్. నరసింహ యాదవ్. మహమూద్ అలీ ఖాన్. మంచర్ల నర్సింగ్ రావు. మాధవా చారి. మధు కిరణ్. ఏ గోపాల్. ముస్తఫా అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి**

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22(నమస్తే ఉదయం):** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి సిపిఎం శ్రేణులు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 25, 26 తేదీలలో జిల్లా కేంద్రంలోని స్థానిక అనంత కన్వెన్షన్ హాల్ లో సిపిఎం 3 వ జిల్లా మహాసభలు జరగనున్నాయని తెలిపారు. ఈ మహాసభలకు సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ,టీ.సాగర్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవి రమణ హాజరుకానున్నట్లు తెలిపారు .జిల్లా ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు




పూర్తయినప్పటికీ, విద్య ,వైద్య రంగాల్లో వెనుక బడిన జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం దీర్ఘకాల ప్రణాళికలు రూపొందించడంలో పాలకులకు చిత్తశుద్ధి లోపించిందని విమర్శించారు.

జిల్లా ప్రజల ఆర్థిక, రాజకీయ ,సామాజిక జీవన విధా నంలో ఎలాంటి మార్పులు జరగలేదని అన్నారు.

జిల్లాలో సహజ వనరులను ప్రజా ప్రయో జనాలకు ఉపయోగించకపోవడం వల్ల, ప్రైవేట్ వ్యక్తుల జోక్యం వల్ల ప్రభుత్వానికి రావాల్సిన రాబడి రాకపోగా,వాటి ప్రయోజనాలు పేదలకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు .చివరి ఆయకట్టు వరకు సాగుకు భూములకు నీళ్లు ఇస్తామని చెప్పిన హామీలను అమలు చేయకుండా అందుబాటులో ఉన్న ప్రాజెక్టులు రిజర్వాయర్‌లను కూడా సమర్థవంతంగా నిర్వహించడంలో విఫలమయ్యారని విమర్శిం చారు. అన్ని రంగాలలో రాజకీయ జోక్యం పెరగడం వల్ల జిల్లా స్థాయి అధికారులు బాధ్యతలు తీసుకోవ డానికి ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాల అమలులో సైతం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తు న్నారని విమర్శించారు.నిర్మాణం పూర్తయినప్పటికీ డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయకుండా లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. జిల్లా మహాసభలలో జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సమగ్రంగా చర్చించి సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు ప్రణా ళికలు సిద్ధం చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సిపిఎం శ్రేణులు మహాసభలకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు .ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ నాయకులు ,సవారి, ఈశ్వర్, విరేష్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నోనిపల్లి రిజర్వాయర్‌పైన అవగాహన లేని

# నాయకుడు ఆరోపణలు చేయడం విడ్డూరం...

**రిజర్వాయర్ల పైన గద్వాల నియోజకవర్గం పైన అవగాహన లేని నాయకుడు ఆరోపణ చేయడం ఇకనైనా మానుకోండి తస్మా జాగ్రత్త**

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22(నమస్తే ఉదయం):** గట్టు మండలంలో నిర్మిస్తున్న చిన్నోన్నిపల్లి రిజర్వాయర్ పై కొందరు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు చేస్తున్న ఆరోపణలు విడ్డూరంగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు, గట్టు మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ్ ఆరోపించారు. మంగళవారం గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... గద్వాల నియోజకవర్గం పైన గద్వాలలోని గట్టు మండలంలోని చిన్నోనిపల్లి రిజర్వాయర్ పైన ఎలాంటి అవగాహన లేని వ్యక్తులు చిన్నోనిపల్లి రిజర్వాయర్ల పై తప్పుడు ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా 2005లో చిన్నోనిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలో, అప్పటి గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ ఆధ్వర్యంలో రిజర్వాయర్ నిర్మాణం పనులు ప్రారంభించారని, చిన్నోనిపల్లి రిజర్వాయి పైన ఎలాంటి సంబంధం లేని వ్యక్తి ఎమ్మెల్యే పైన ఆరోపణలు చేయడం హాస్యస్పదంగా ఉందన్నారు. రిజర్వాయర్లో మొత్తం ఐదు గ్రామాల కలిపి 2,400 ఎకరాలకు పట్టా భూములకు 2006, 20 07 సంవత్సరంలోనే భూపరిహారం చెల్లించారని, అందులో ఇంకా ప్రభుత్వ అసైన్మెంట్ భూమి దాదాపు130 ఎకరాల భూమి



మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ విజయ్ కుమార్

రిజర్వాయర్లో ముప్పున గురైందన్నారు. ఇప్పటివరకు కోర్టు ద్వారా 68 ఎకరాలకు భూ పరిహారం చెల్లించారని, ఇంకా 62 ఎకరాలకు పరిహారం అందాల్సి ఉందన్నారు. 244 ఎకరాలకు అవార్డు సిద్ధమైందని అనవసరమైన ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. అవగాహన లేని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు 244 ఎకరాలకు అవార్డులు సిద్ధమైనట్లు తప్పుడు ఆరోపణలు చేయడమే కాకుండా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పైన తప్పుడు దుష్ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. రాజకీయ లబ్ధి కోసం అమాయకులైన చిన్నోనిపల్లి రైతులను బలిచేయొద్దన్నారు.

244 ఎకరాలు కాదు కేవలం నాలుగు ఎకరాలైన అవార్డు పొందారని నిరూపిస్తే మీరు ఎక్కడికి రమ్మంటే అక్కడికి రావడానికి మేము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. గద్వాల ఎమ్మెల్యే ఏ ఒక్క నిర్వాసితులతో డబ్బులు తీసుకున్నారని నిరూపిస్తే బహిరంగ చర్చకు సిద్ధమని హెచ్చరించారు. గద్వాల ఎమ్మెల్యే తాను పార్టీ మారింది తన సొంత లాభం కోసం కాదని, గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసం గద్వాల నియోజకవర్గం ప్రజల క్షేమం కోసం పార్టీ మారడం జరిగిందన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తే...బిడ్డా ఖబర్దార్ ఇకనైనా మీ వేషాలు మానకపోతే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు, భూ నిర్వాసిత రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

# దళితులపై దాడిచేసిన కేటిదొడ్డి ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22(నమస్తే ఉదయం):** అసభ్యపదాజాలంతో దూషిస్తూ దాడి చేసిన కేటిదొడ్డి ఎస్ఐ శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని మంగళవారం కేటిదొడ్డి మండలం చింతలకుంట గ్రామానికి చెందిన భ్యాగరి నాగప్ప జిల్లా ఎస్ పి శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాగప్ప మాట్లాడుతూ... చింతలకుంట గ్రామానికి జమ్ములమ్మ తమ ఇంటి ముందర బండలు పాతుతుండటంతో మా ఇంటి వెళ్లడానికి దారి మూసకపోయింది. బండలు పాతవద్దంటూ వారించినందుకు జమ్ములమ్మ మాపై దాడిచేసిదంటూ... కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందన్నారు. ఇందులో భాగంగా ఎస్ఐ శ్రీనివాస్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి నన్ను, మా తమ్ముడు నర్సింహులను అసభ్యపదాజాలతో దూసిస్తూ దాడిచేశారని ఆరోపించారు. న్యాయం చేయాల్సిన పోలీసులు దాడికి పాల్పడటం ఏమిటని, దళితులపై దాడి చేసిన ఎస్ఐ శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై కేటిదొడ్డి ఎస్ఐ శ్రీనివాస్ ను వివరణగా చింతలకుంట గ్రామానికి చెందిన జమ్ములమ్మ తన ఇంటి ముందున్న ఆవరణలో బండలపాతుతుండగా నాగప్ప

**ఎస్సై శ్రీనివాస్‌పై ఎస్పీ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేసిన బ్యాగరి నాగప్ప**



అడ్డగించారని ఆరోపిస్తు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందన్నారు. ఫిర్యాదు మేరకు ఇరువురిని విచారించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని, కాని ఎవరిని దూషించడం కానీ, కొట్టడం కానీ జరగ లేదని ఎస్ఐ శ్రీనివాస్ వెల్లడించారు.



# ప్రహారీ లేక... ప్రశ్నార్థకంగా భద్రత

**గద్వాల ప్రతినిధి, అక్టోబర్ 22(నమస్తే ఉదయం):** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల వసతీ గృహానికి ప్రహారీ లేక విద్యార్థినిల భద్రత కరువైందని ఆరోపణలు వస్తున్నాయి. హాస్టల్ రక్షణగోడ లేకపోవడంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. గత వర్షా కాలంలో అధిక వర్షాలకు వసతీ గృహం ప్రహారీ గోడ పూర్తిగా కూలిపోయింది. ప్రహారీ గోడ కూలీ నెలలు కావొస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని విద్యా ర్థినుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. హాస్టల్ పక్కనే దట్టమైన చెట్లు, ముళ్లపొదలు ఉండటంతో రాత్రిళ్లు పాములు వస్తాయన్నా భయాందోళనలు నెలకొన్నాయి. ప్రహారీ పడిపోడంతో రాత్రి సమయంలో విద్యార్థినిలు బిక్కు బిక్కుమంటూ నిద్రిస్తున్నట్లు తెలుస్తోంది. హాస్టల్ వార్డెన్ మాధవి ని వివరణ కోరగా ప్రహారీ గోడ నిర్మించడానికి అధికారులకు నివేధికలు పంపడం జరిగింది. త్వరలోనే నిర్మిస్తామన్నారు.

# హార్టికల్చర్ యూనివర్సిటీ నూతన వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ రాజరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాన్ టీచింగ్ ఎంప్లాయిస్

**రాజేంద్రనగర్, అక్టోబర్ 22(నమస్తే ఉదయం):** శ్రీ కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీ కి నూతనంగా నియమితులైన వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ దండ రాజ రెడ్డి కి యూనివర్సిటీ ఉద్యోగులు మంగళవారం శు భాకాంక్షలు తెలియజేశారు . యూనివర్సిటీ బోధనేతర ఉద్యోగుల అసోసియేషన్ ప్రెసిడెంట్ పోతురాజు యాదయ్య, జనరల్ సెక్రటరీ చెంచురామయ్యల ఆధ్వర్యంలో



హార్టికల్చర్ యూనివర్సిటీ నూతన ఉపకులపతి డాక్టర్ రాజిరెడ్డిని సన్మానిస్తున్న ఉద్యోగం

ములుగు లోని హార్టికల్చర్ యూనివర్సిటీ పరిపాలన భవనంలో డాక్టర్ రాజిరెడ్డి ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వైస్ ఛాన్సర్ డాక్టర్ రాజ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉద్యోగులు పి కుమార్, రజినీకాంత్, శ్రావణ్, జి కే ముఖేష్, యుగంధర్ ,వెంకటేష్, బెంజమెన్, శ్రీకాంత్, రాజేశ్వరి, దుర్గా, అపర్ణ , ప్రెసిడెంట్ అమీర్ భాయ్, రామారావు, వెంకన్న,సువర్ణ రాజు, ఎం రత్నం, సంజీవరావు తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డిను సన్మానించిన కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్

**శంషాబాద్, అక్టోబర్ 22(నమస్తే ఉదయం):** శంషాబాద్ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డిని 17వ వార్డు కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపల్ చైర్మన్‌ను కలిసి శాలువాతో సన్మానించారు. సుష్మ మహేందర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టి నప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను. శంషాబాద్ పట్టణం రోజురోజుకు విస్తరిస్తున్న నేపథ్యంలో కాలనీలలో ఉన్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. నిధుల కేటాయింపు విషయంలో మర్యాదపూర్వకంగా కలిసి చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డికి వివరించడం జరిగిందని. వర్షాకాలం నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబల కుండ దోమల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సానిటేషన్ విషయంలో ఎలాంటి అశ్రద్ధ చూపరాదని చైర్మన్ ను కోరడం జరిగిందన్నారు.



మున్సిపల్ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డిని సన్మానించిన కౌన్సిలర్ మేకల వెంకటేష్

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

**మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్**

**తడిసిన ధాన్యంపై అధికారులు నివేదికలు సిద్ధం చేస్తున్నారు**

**అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యంపై రైతులు దిగులు చెందద్దు**

**మెదక్, అక్టోబర్ 22(నమస్తే ఉదయం):** మెదక్ జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా రైతులు పండించిన ధాన్యం పూర్తిగా తడిసిందని... ఆ ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు. మంగళవారం జిల్లాలో ఈ మేరకు దాన్యం తడిసిందో అధికారులతో ఆయన ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ... రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం పూర్తిగా ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు.ఎంత మేరా ధాన్యం తడిసిందో



వ్యవసాయశాఖ అధికారులు నివేదికలను సిద్ధం చేస్తున్నారని, నివేధికలను ప్రభుత్వానికి అందజేస్తామని పేర్కొన్నారు. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యంపై రైతులు ఎవరు కూడా దిగులు చెందవద్దని ఆయన సూచించారు.

# నీటి బిల్లు బకాయి దారులు వన్ టైం సెటిల్మెంట్ స్కీమ్ సద్వినియోగం చేసుకోవాలి:జిఎం సాయిలక్ష్మి

## జలమండలి నీటి బిల్లు బకాయిపై పెనాల్టీ, వడ్డీ మాఫీ : ఈనెల 31 వరకు వన్ టైం సెటిల్మెంట్ స్కీం

**రాజేంద్రనగర్, అక్టోబర్ 22(నమస్తే ఉదయం):** మంచినీటి వినియోగదారుల నీటి బిల్లు ల బకాయిపై జలమండలి వన్ టైం సెటిల్మెంట్ (OTS) పథకాన్ని ప్రవేశపెట్టిందని సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ జలమండలి డివిజన్ జిఎం సాయి లక్ష్మి కోరారు. మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గోల్డెన్ హిట్స్ లో డీజీఎం ఖాజా జోహార్, మేనేజర్ శ్రావ్య రెడ్డి లతో కలిసి జలమండలి నీటి బిల్లులో ప్రవేశపెట్టిన వన్ టైం సెటిల్మెంట్ పథకంపై వినియోగదారులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా జిఎం సాయిలక్ష్మి మాట్లాడుతూ... మంచినీటి వినియోగదారులు గత కొంతకాలంగా బిల్లులు చెల్లించని వారికి పెనాల్టీలు, వడ్డీ ఉన్నట్లయితే మాఫీ అవుతుందని వివరించారు. ఈనెల 31వ తేదీ వరకు ఈ పథకం అమలులో ఉంటుందని మంచినీటి వినియోగదారులు ఈ పథకం సద్వినియోగం



చేసుకోవాలన్నారు. నీటి బిల్లులు చెల్లించి బోర్డు ఆర్థిక పరిపుష్టికి సహకరించాలని ఆమె కోరారు.

మంచినీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జలమండలి బోర్డు ఎప్పటికప్పుడు ప్రణాళికలు రూపొందించి



కోట్లాది రూపాయలు వెచ్చించి వినియోగదారులకు శుద్ధినీటిని సరఫరా చేస్తుందన్నారు.

వినియోగదారులు జలమండలి అధికారులు, సిబ్బందికి సహకరించి బిల్లులు చెల్లించాలని జీఎం సాయి లక్ష్మి కోరారు.

# తన కుమారుడిని అన్యాయంగా నింధితున్ని చేసి మిగతా వారిని వదిలేశారు: నిందితుడు తల్లి జయశ్రీ

### తాపీమేస్త్రీ హత్యకేసు సమగ్ర విచారణ జరగలేదు

### రేణుబాబు హత్యకేసులో దాగి ఉన్న మిస్టరీ.?

### న్యాయం చేయాలని సైబరాబాదు పోలీస్ కమీషనర్ కు వినతి చేసిన నింధితుని తల్లి..

**రాజేంద్రనగర్,అక్టోబర్ 22(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన తాపీమేస్త్రీ హత్య కేసులో సమగ్ర విచారణ జరుపకుండా పోలీసులు తన కుమారుడు ఒక్కడినే జైలుకు పంపారని ఓ తల్లి కన్నీటి పర్యాంతమైంది. ఐదు మంది స్నేహితుల పాత్ర ఉన్న హత్యకేసులో తన కుమారుడిని బెధిరించడంతో పాటు డబ్బు ఆశ చూపి బలి చేశారని ఆమె ఆరోపించింది.

మొదట ఆ దారుణానికి కుమారుడు ఒడిగట్టినట్లు బావించిన తానుకూడా కన్న కొడుకు ముఖం చూడడానికి ఇష్టపడలేదని, తాజాగా స్థానికుల ద్వారా నేరం చేసింది తన కుమారుడు కాదని గ్రహించి,మిలాకత్ లో జైల్లో కుమారున్ని కలసి జరిగిన మోసాన్ని తెలుసుకుని న్యాయం చేయాలని సైబరాబాద్ పోలీస్ కమీషనర్ కలసి వినతి చేసినట్లు వెల్లడించారు.ఆ వివరాలు రాజేంద్రనగర్ లో మంగళవరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నింధితుని తల్లి జయశ్రీ తెలిపిన ప్రకారం...తన భర్త చనిపోడంతో ఉన్న ఒక్క కుమారుడు సాయివర్షిత్ తో కలసి కిస్మత్పూర్ వీకర్ సెక్షన్ కాలనీలో నివాసం ఉంటున్నట్లు జయశ్రీ తెలిపింది.తనకుమారుడు మానసికరుగ్మతతో బాధపడుతుంటాడని, ఆసుపత్రులలో చూపించ



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న నిందితుడు తల్లి జయశ్రీ

డంతో పాటు కొంత కాలం మానసిక రోగుల పునరావాస కేంద్రంలో చేర్పించానని చెప్పింది.కాగా, ఈ ఏడాది జూలై 31వ తేదీ అర్ధరాత్రి జరిగిన తాపీ మేస్త్రీ రేణుబాబు హత్యకేసులో విచారణలో భాగంగా తన కుమారున్ని ఆగస్టు 1వ తేదీ ఉదయం రాజేంద్రనగర్ పోలీసులు తీసుకువెళ్లారని తెలిపింది. అయితే కాళిమందిర్ ప్రాంతంలో నివాసం ఉండే కృష్ణ తన కుమారుడి పూర్వపు క్లాస్మెంట్ కాగా,అతని స్నేహితులు విశాల్,మహెందర్, సోను, సందీప్‌లలో హత్యకు గురై తాపీమేస్త్రీ రేణుబాబు భార్యతో ఉన్న అక్రమ సంబంధం కారణంగా పథకం ప్రకారం రేణుబాబును హత్య చేసి ఉంటారని ఆమె ఆరోపించారు.ఎప్పుడు తన యాక్టివా వాహనంపై బయటకు వెళ్లి సాయివర్షిత్ నీ హత్య జరిగిన రోజు స్నేహితులు వారి ద్విచక్ర వాహనం తీసుకువెళ్లారని, అర్ధరాత్రి తారువాత ఇంటి వద్ద దింపి వెళ్లినట్లు జయశ్రీ చెప్పారు.అయితే హత్యకేసు విచారణ చేపట్టిన రాజేంద్రనగర్ పోలీసులు తన కుమారుడిని అరెస్ట్ చేసి,మిగతా వారిపై సమగ్ర విచారణ జరుపకుండా ఏకపక్షంగా రిమాండ్ కు తరలించాడన్నారు.హత్య కేసులో తన కుమారుడి పాత్ర ఏమిలేదని,మృతుడితో కనీస ముఖ పరిచయం కూడా లేదని జైల్లో ఉన్న సాయి వర్షిత్ ను ములాకత్ కలసిన తనకు తెలిపాడన్నారు.

పోలీస్ స్టేషన్‌కు తనతో పాటు పోలీసులు తీసుకువచ్చిన కృష్ణ అతని స్నేహితులు మాయమాటలతో తనకు రూ.50 లక్షలు ఇస్తామని,వెంటనే బయటకు తీసుకు వస్తామని చెప్పారని, పోలీసులు హత్య చేసినట్లు ఒప్పుకోవాలని బెధించారని మోసపోయిన జైల్లో ఉన్న తన కుమారుడు చెప్పినట్లు జయశ్రీ వివరించింది.హత్య జరిగిన రోజు నింధితులతో కలసి ఉండడం తన కుమారుడు చేసిన తప్పు అయినప్పటికీ అతడి ఒక్కడి పైనే పూర్తి హత్య నేరం మోపడం వెనుక ఉన్న మిస్టరీ ఏమిటని ప్రశ్నించారు. సమగ్ర విచారణ జరుపకుండా అగమేఘాలపై రిమాండ్ చేయడంతోనే పోలీసులు కావాలనే తన కుమారుడిని ఈ కేసులో ఇరికించారని,లేని పక్షంలో మిగతవారిపై ఎందుకు కేసులు నమోదు చేయలేదని బోరున విలపిస్తూ ఆమె ఆవేధన వ్యక్తం చేసింది. ఇప్పటికైన తాపీమేస్త్రీ రేణుబాబు హత్య కేసు సమగ్ర విచారణ చేపట్టి నింధుతులందరిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ విషయంలో రాజేంద్రనగర్ డివిజన్ డిసిపి, రాజేంద్రనగర్ ఏసీపీ ప్రత్యేక చొరవ తీసుకుని న్యాయం చేయాలని ఆమె కోరారు.

## దేశ ప్రజల సంక్షేమం, అభివృద్ధి, హిందుత్వ కోసం

# నిరంతరం శ్రమించే పార్టీ బీజేపీ

### బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి

### జిల్లా ప్రజలు డీకే కుటుంబం పట్ల చూస్తున్న ఆదరణ మరువలేనిది:డీకే స్నిగ్ధ

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22 (నమస్తే ఉదయం):** దేశ ప్రజల సంక్షేమం, అభివృద్ధి,హిందుత్వ కోసం నిరంతరం శ్రమించే పార్టీ బీజేపీ అని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, గద్వాల జిల్లా పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ బొక్క బాల్ రెడ్డి అన్నారు. మంగళ వారం గద్వాల్ బీజేపీ సమావేశంలో జోగులాంబ గద్వాల్ జిల్లా బీజేపీ సభ్యత్వ ప్రబారి బొక్క బాల్ రెడ్డి గద్వాల్ టౌన్ బీజేపీ సభ్యత్వ సమేవేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొక్క బాల్ రెడ్డి మాట్లాడుతూ...కార్యకర్తలని నాయకులుగా తీర్చిదిద్దే పార్టీ బీజేపీ అన్నారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ,దీన్ దయాళ్ ఉపాధ్యాయ వంటి ఉద్దండులు తమ శ్రమ తో పవిత్రమైన సిద్ధాంతాలు రచించి, మోదీ, అమిత్ షా, డీకే అరుణమ్మ వంటి నాయకుల విజన్‌తో పార్టీ ప్రపంచంలో అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా నంబర్ 1 స్థానం లో ఉందన్నారు.జిల్లా బీజేపీ జనరల్ సెక్రటరీ డీకే స్నిగ్ధ ఆధ్వర్యంలో కార్యకర్తల నమోదులో గద్వాల్ తన ప్రత్యేకత చాటుకుందన్నారు. జిల్లా బీజేపీ జనరల్ సెక్రటరీ డీకే స్నిగ్ధ ఆధ్వర్యంలో కార్యకర్తల నమోదులో, గద్వాల్ తన ప్రత్యేకత చాటుకుందన్నారు. డీకే అరుణమ్మ పైనున్న అభిమానం గద్వాల్ ప్రజలకి ఎప్పుడు ఉంది అనడానికి,ప్రజల హాజరు నిదర్శనం అని అన్నారు. డీకే స్నిగ్ధ చేసిన ఉత్సాహకరమైన ప్రసంగం కార్యకర్తల్లో జోష్ నింపింది.తమ



పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న గద్వాల జిల్లా బిజెపి నమోదు కార్యక్రమం ఇన్చార్జ్ , బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి

కుటుంబం జీవితం మొత్తం ఉమ్మడి మహబూబ్ నగర్,గద్వాల్ జిల్లా ప్రజల కోసమే అని ఆమె అన్నారు.అరుణమ్మ పైనున్న అభిమానం తన మీద కూడా చూపిస్తున్న కార్యకర్తలకి రుణపడి ఉంటా అన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ బీజేపీ జిల్లా అధ్యక్షులు, యువమోర్చా అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి, శివారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, వెంకట్ రాములు, అధిక సంఖ్యలో బిజెపి నాయకులు, పెద్ద ఎత్తున, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలు

**గద్వాల ప్రతినిధి, అక్టోబర్ 22(నమస్తే ఉదయం):** గ్రామాలలో దేవాలయం కంటే అతి పవిత్రమైన పాఠశాల అని పూర్వీకులు అతి పవిత్రంగా పాఠశాలను భావించేవారు. ఎంతో కష్టపడితే కాని ఊరికి ప్రభుత్వ పాఠశాల మంజూరయ్యేది కాదు. గ్రామంలో గుడిలోకి కొందరికి ప్రవేశం ఉన్నా బడిలోకి మాత్రం అందరికి ప్రవేశం ఉండేది. గ్రామం అంతా ఏకమై బడి నిలుపుకునే వారు. ఆ గ్రామ బడి లోనే అ,ఆ లు దిద్దుకున్న ఎందరో అనేక రంగాల్లో స్థిరపడి ఉన్నత లక్ష్యాలు సాధించిన వారు ఉంటారు. బడి సమాజంలో భాగస్వామ్యమై ఉండేది. కాగా నేటి పరిస్థితుల్లో పలు గ్రామాల్లో పాఠశాలలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. పవిత్రంగా భావించే బడిలో కొందరు జులాయి వ్యక్తులు జూదం ఆడడం, మద్యం సేవించడం, పొగ తాగడం వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తూ పాఠశాల విలువలకు మసి పూస్తున్నారు. ధరూర్ మండలం జాంపల్లి గ్రామంలో ప్రభుత్వ మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన కొందరు బాబులు మద్యం సేవించి ఖాళీ




సీసాలను అక్కడే వదిలేసి వెళ్లడంతో పాఠశాల ప్రాంగణం అంతా ఖాళీ సీసాల పెంకులతో నిండి పోయింది. చేసేది లేక ఉపాధ్యాయులు, విద్యార్థులు శుభ్రం చేసుకోవడం జరిగింది. ఇలా జిల్లాలో అనేక ప్రభుత్వ పాఠశాలలో తరుచూ ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలకు కంపౌండ్ వాల్ లేకపోవడంతో వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ప్రహరీ గోడ నిర్మించి,సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పాఠశాల హెచ్‌ఎం రేవతి, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



## లక్ష్మిరెడ్డికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు, ధరూర్ మాజీ జెడ్పీటిసి పద్మావెంకటేశ్వర్ రెడ్డి

**ధరూర్, అక్టోబర్22(నమస్తే ఉదయం):** మాజీ ఆలయ కమిటీ చైర్మన్ వెంకటరామి రెడ్డి తండ్రి లక్ష్మిరెడ్డి సోమవారం మృతి చెందాడు. మంగళవారం ధరూర్ మండలం నెట్టెంపాడు గ్రామంలో ఆయన పార్థివదేహానికి కాంగ్రెస్ నాయకులు, ధరూర్ మాజీజెడ్పీటిసి పద్మావెంకటేశ్వర్ రెడ్డి పరామర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడసానుభూతి తెలియజేశారు.



## బీఎస్సీ ఆనర్స్ సెల్ఫ్ ఫైనాన్స్ కోటా

### ఫీజు యాభై శాతం తగ్గింపు హర్షణీయం : బీసీ ఉద్యోగుల సంఘం

**రాజేంద్రనగర్,అక్టోబర్ 22(నమస్తే ఉదయం):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బీఎస్సీ ఆనర్స్ సెల్ఫ్ ఫైనాన్స్ కోటాలో రూ.10 లక్షలు ఉన్న ఫీజును తగ్గించి పేదలకు విద్యను చేరువ చేయడంలో వర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ జానయ్య ఎంతో కీలక పాత్ర పోషించారని బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బిక్షపతి అన్నారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ... వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ జానయ్య చొరవతో రూ.10 లక్షలుగా ఉన్న ఫీజులను సగానికి తగ్గించి రూ.5 లక్షలుగా నిర్ణయించడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,పేదరికంలో ఉన్న అగ్రవర్ణాలకు ఉన్నత విద్య అందుబాటులో లేదని,భావించి రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న పెద్దలతో చర్చించి ముఖ్యమంత్రి సలహా మేరకు సెల్ఫ్ ఫైనాన్స్ కోటా నాలుగు సంవత్సరాలకు ఉన్న ఫీజు రూ.10 లక్షలను 50 శాతానికి తగ్గించి దాన్ని రూ.5 లక్షలుగా కుదిరించారన్నారు.ఉన్నత విద్య పేదలకు అందేలా 200 సీట్లు పెంచడం హర్షణీయమని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దశరథ్,రమేష్,కృష్ణ, సంతోష్,ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## కేటిదొడ్డి మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సాజిద్ రెహ్మాన్

**గద్వాల ప్రతినిధి, అక్టోబర్ 22(నమస్తే ఉదయం):** కేటిదొడ్డి మండలం నూతన వ్యవసాయ అధికారిగా సాజిద్ రెహ్మాన్ మంగళవారం బాద్యతలు స్వీకరించారు. ప్రస్తుతం వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న మహాలక్ష్మీ గద్వాల మండలం ఎంఏఓగా బదిలీ కాగా... ఆమె స్థానంలో నూతన ఎంఏఓగా



వ్యవసాయ శాఖ అధికారిని ఎంఏఓగా సాజిద్ రెహ్మాన్‌కు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలుకుతున్న అధికారులు, సిబ్బంది

సాజిద్ రెహ్మాన్ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం కేటిదొడ్డి మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో నూతన ఎంఏఓగా సాజిద్ రెహ్మాన్ బాద్యతలు స్వీకరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు వ్యవసాయ శాఖకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా కలిసి సేవలు వినియోగించుకోవాలని సూచించారు. నూతన ఎంఏఓ సాజిద్ రెహ్మాన్ కు, బదిలీపై వెళ్లిన ఎంఏఓ మహాలక్ష్మిలకు ఏఈఓలు శాలువాతో సన్మానించారు.

## షాట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

### ప్రభుత్వం ఆదుకోవాలి ... నిరాశ్రయులైన జంగాల జములమ్మ

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22,(నమస్తే ఉదయం):** గద్వాల షాట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధమైంది. సుమారు రూ.3లక్షల ఆస్థి నష్టం వాటిలింది. వివరాలిలా ఉన్నాయి... గద్వాల మున్సిపాలిటి పరిధిలోని



అగ్ని ప్రమాదంలో బుగ్గిపాలైన గుడిసె

పిల్లిగుండ్ల కాలనీలో బుడగ జంగాల జమ్మలమ్మ పూరి గుడిసెలో నివసిస్తోంది. మంగళవారం షాట్ సర్క్యూట్ తో గుడిసె అంటుకొని పూర్తిగా కాలి బూడిదయ్యింది. ఇంట్లో ఉన్న వంటసామాగ్రి, వస్తువులతో పాటు బట్టలు, టేబుల్ ఫ్యాన్, గ్యాస్ సిలిండర్లు పూర్తిగా కాలిపోయాయి. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బాదితురాలు కోరింది.

## వైభవంగా ఆరుద్రోత్సవ పూజలు

**కొత్తకోట, అక్టోబర్ 22(నమస్తే ఉదయం):** కొత్తకోట మండల పరిధిలోని కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రంలో మంగళవారం శ్రీకోటిలింగేశ్వర దత్తదేవ స్థానములో ఆరుద్రోత్సవం వైభవంగా జరిగింది. పరమశివుని జన్మనక్షత్రం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శ్రీకోటిలింగేశ్వర స్వామివారికి వివిధ అభిషేక ద్రవ్యములతో భస్మగంధ కుంకుమ జలాలతో ఏకాదశ రుద్రాభిషేక పూజలు సామూహికంగా భక్తులతో ఆలయ అర్చకులు జగదీష్ అనిల్ స్వామి వారిచే వేదమంత్రోచరణల మధ్య ఆరుద్రోత్సవం ఘనంగా నిర్వహించారు.అనంతరం భక్తులకు ఆలయ కమిటి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రుమాళ్ళ మహేశ్వర్ ఆలయ ప్రధానకార్యదర్శి రుమాళ్ళశేఖర్ భక్తులు మహిళలు పాల్గొన్నారు.



**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733